
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్ర
శుక్రవారం 22 మార్చి 2024






# ఏకేనాపి సువృక్షేణ పుష్పితేన సుగన్ధిన









సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 22 మార్చి 2024

# ఏకేనాపి సువృక్షేణ పుష్పితేన సుగన్ధినా

ఏకేనాపి సువృాక్షేణ వుష్పితేన సుగన్ధినా వాసితం తద్వనం సర్వం సువుత్రేణ కులం యథా   ఉద్యానవనమంతా అనేక రకాలైన చెట్లతో నిండియున్నప్పటికీ అందులో ఏదేని ఒక చెట్టు సుగంధ సువాసన భరితమైన వుష్పాలతో విరబూసినచో, ఆ సుగంధ సుమనోహరమైన సువాసనలు ఆ వనమంతా వ్యాపించి ఆ పరిసర ప్రాంతమంతటినీ ఆహ్లాదపరచే వాతావరణాన్ని కలుగజేస్తుంది. వనములో ఉన్న జనులకి, వాహ్యాళికి వచ్చిన వారందరికీ కూడా మనోల్లాసాన్ని, ఉత్తేజాన్ని కలగ జేస్తుంది. తెలివితేటలు, సత్ప్రవర్తన, ధర్మ పరాయణత్వము, పరోపకార బుద్ధి కలిగిన సకల విద్యాపారంగతుడు అయినట్టి, సర్వలక్షణ శోభితుడైనట్టి సువుత్రుడు కలిగినచో ఆ కుటుంబము అంతా ఎంతగా శోభించునో ఎంతగా వృద్ధి చెందునో,  ఆ వంశానికి ఎంత పేరు ప్రఖ్యాతులు వస్తాయో అదే విధముగా సుగంధ పరిమళ భరితమైన ఒక్క వుష్పించిన చెట్టు వలన వనమంతా ఆహ్లాద భరితమౌతుంది. ఆ వనములో సంచరించే వారందరికీ మనోల్లాసాన్ని కలిగిస్తుంది.

సినిమా, రెండు సినిమాలతో ఆపేయడం లేదు. వారికి సినిమా తీసే శక్తి ఉంది కాబట్టి వరసగా సినిమాలు చేసేస్తున్నారు. అంటే ఆయా హీరోలు నిర్మాతలుగా వ్యవహరించకపోయినా వారి ఇన్ఫ్లుయెన్స్తో నిర్మాతలు వారి కొడుకులతో సినిమాలు చేస్తున్నారు. అలా వరసగా సినిమాలు చేసి ఆ హీరో ఫేస్ని ప్రేక్షకులకు బాగా అలవాటు చేసేస్తున్నారు., ఈ హీరోలకు బ్యాక్గ్రౌండ్ ఉంది కాబట్టి స్టార్ హీరోలు కాగలిగారు

సినీ పరిశ్రమలో ఒకే కుటుంబం నుంచి చాలా మంది హీరోలు రావడం కొత్తేమి కాదు. సినిమా పరిశ్రమ మొదలు నుంచి ఉన్నదే. ఒకే ఫ్యామిలీ నుంచి హీరోలు వస్తూనే ఉన్నారు. వాళ్ళకి వారసులు వస్తున్నారు. ఎక్కువగా వారసులు అంటే కొడుకులే వస్తారు. ఇప్పటికే చాలా మంది స్టార్ హీరోల కొడుకులు హీరోలుగా వచ్చారు. కాని ఇటీవల అల్లుళ్ళు వారసులుగా వస్తున్నారు. కొంతమంది స్టార్స్ అల్లుళ్ళు ఇప్పటికే ఇండస్ట్రీలో నిలదొక్కుకుంటే మరి కొంతమంది ఇప్పుడిప్పుడే ఎంట్రీ ఇస్తున్నారు.

తెలుగు ఇండస్ట్రీలో ఇప్పటికే చాలా మంది వారసులు ఉన్నారు.  హీరోలు, నిర్మాతల తనయులు కూడా ఇప్పుడు హీరోలవుతున్నారు. అయితే అందులో కొందరు ఫుల్ సక్సెస్తో రన్ అవుతుంటే.. కొందరు మాత్రం వెనుకంజులోనే ఉంటున్నారు. సినిమాలు కూడా బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడ్డాయి. ఆకట్టుకునే అందం, ఫిజిక్, నటన ఉన్నా కథల ఎంపిక విషయంలో జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ప్రయత్నాలూ విఫలం అయ్యాయి.

మంచు మోహన్ బాబు నట వారసుడి ఇండస్ట్రీకి పరిచయం అయిన మనోజ్. మనోజ్ బాల్యంలో తన పదోయేటనే మేజర్ చంద్రకాంత్ సినిమాలో నటించాడు. 2004లో దొంగ దొంగది సినిమాతో తెలుగు సినీ ప్రపంచానికి కథానాయకుడిగా పరిచయమయ్యాడు. కెరీర్ స్టార్టింగ్లో మంచి సినిమాలతో ఆకట్టుకున్న తరువాత తన ఫాం కోల్పోయాడు. వరుస ఫ్లాప్లు పలకరించటంతో సినిమాలకు గ్యాప్ ఇచ్చాడు. ఇక ప్రస్తుతం మళ్లీ అదే జోష్తో మంచు మనోజ్ సినిమాల్లో ఎంట్రీ ఇస్తున్నట్టు తెలుస్తోంది.

డైలాగ్కింగ్గా నటుడు సాయి కుమార్కు మంచి పేరుంది. అయితే హీరోగా మాత్రం నిలదొక్కు కోలేక పోయాడు. పోలీస్ స్టోరీ మినహా సాయి కుమార్కు అచ్చొచ్చిన సినిమాలేవీ లేవు. దీంతో క్యారెక్టర్ ఆర్టిస్టా సెటిలయి పోయాడు. తన కోరిక ఎలాగూ తీరలేదు కాబట్టి తన కొడుకు ఆదిని హీరోగా నిలబెట్టి గర్వ పడాలని ఆశ పడ్డాడు. హీరోగా తీర్చి దిద్దాడు. అనుకున్నట్లుగానే ఆది 'ప్రేమ కా వా లి సినివ ాలో అదర గొట్టాడు. ఆ సినిమా మంచి విజయం సాధించినా ఆదికి మాత్రం మళ్లీ సినిమా అవకాశాలు రావడం లేదు. టాలెంట్ ఉన్నప్పటికీ ఆది అగ్రహీరో కొడుకు కాక పోవడమే

మిగతా 3వ పేజీలో...











2వ పేజీ తరువాయి...





ఇందుకు కారణం సినిమా హిట్టయినా పెద్దగా డబ్బులు రావనేది నిర్మాతల ఆలోచన కాబోలు. ఈ విషయం గమనించిన సాయికుమార్ స్వయంగా రంగంలోకి దిగి ఆదికి అవకాశాలు వెతికి పెట్టే పనిలో పడ్డాడు. ఇండ్రస్ట్రీలో అందరితో పరిచయాలు ఉండటంతో ప్రతి ఒక్కరికి కలిసి ఆదికి అవకాశం ఇప్పించాలని అడుగుతున్నాడట. పాపం సాయి కుమార్ తన కెరీర్ ను డెవలప్ చేసుకోవడానికి కూడా ఇలాంటి పడరాని పాట్లు పడలేదేమో..?

తొలి సినిమా నుంచి స్టార్ డైరెక్టర్ల డైరెక్షన్ లో నటించేలా జాగ్రత్తలు తీసుకుంటూ ఆ సినిమాల కథ, కథనం విషయంలో నాగ్ జాగ్రత్తలు తీసుకుని ఉంటే చైతన్య, అఖిల్ లకు ఈపాటికి పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు వచ్చేదని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.
నాగచైతన్య, అఖిల్ ఖాతాలలో ఇప్పటికీ సరైన ఇండస్ట్రీ హిట్ లేదు. కెరీర్ పరంగా మంచి సక్సెస్ ను అందుకోవడం కోసం ఈ హీరోలు పడుతున్న కష్టం అంతాఇంతా కాదు. నాగ్ ఇప్పటికైనా కొడుకుల కెరీర్ పై ఫోకస్ పెట్టాల్సి ఉంది. చాలామంది యంగ్ హీరోలు వరుస విజయాలు అందుకుంటుండగా నాగచైతన్య, అఖిల్ లకు మాత్రం తమ స్థాయికి తగ్గ విజయాలు దక్కడం లేదు.



**తెలుగు ఇండస్ట్రీలో ఇప్పటికే చాలా మంది వారసులు ఉన్నారు. హీరోలు, నిర్మాతల తనయులు కూడా ఇప్పుడు హీరోలవుతున్నారు. అయితే అందులో కొందరు ఫుల్ సక్సెస్తో రన్ అవుతుంటే.. కొందరు మాత్రం వెనుకంజులోనే ఉంటున్నారు. సినిమాలు కూడా బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడ్డాయి. ఆకట్టుకునే అందం, ఫిజిక్, నటన ఉన్నా కథల ఎంపిక విషయంలో జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ప్రయత్నాలూ విఫలం అయ్యాయి.**

**సినీ పరిశ్రమలో ఒకే కుటుంబం నుంచి చాలా మంది హీరోలు రావడం కొత్తేమి కాదు. సినిమా పరిశ్రమ మొదలు నుంచి ఉన్నదే. ఒకే ఫ్యామిలీ నుంచి హీరోలు వస్తూనే ఉన్నారు. వాళ్ళకి వారసులు వస్తున్నారు. ఎక్కువగా వారసులు అంటే కొడుకులే వస్తారు. ఇప్పటికే చాలా మంది స్టార్ హీరోల కొడుకులు హీరోలుగా వచ్చారు. కాని ఇటీవల అల్లుళ్ళు వారసులుగా వస్తున్నారు. కొంతమంది స్టార్స్ అల్లుళ్ళు ఇప్పటికే ఇండస్ట్రీలో నిలదొక్కుకుంటే మరి కొంతమంది ఇప్పుడిప్పుడే ఎంట్రీ ఇస్తున్నారు.**



2004లో దొంగ దొంగది సినిమాతో తెలుగు సినీ ప్రపంచానికి కథానాయకుడిగా పరిచయమయ్యాడు. కెరీర్ స్టార్టింగ్లో మంచి సినిమాలతో ఆకట్టుకున్న తరువాత తన ఫాం కోల్పోయాడు. వరుస ఫ్లాప్ల పలకరించటంతో సినిమాలకు గ్యాప్ ఇచ్చాడు. ఇక ప్రస్తుతం మళ్లీ అదే జోష్తో మంచు మనోజ్ సినిమాల్లో ఎంట్రీ ఇస్తున్నట్టు తెలుస్తోంది.

చాన్నాళ్లుగా బ్రేక్ కోసం ప్రయత్నిస్తున్నాడు బ్రహ్మానందం తనయుడు రాజా గౌతమ్. కానీ ఇప్పటివరకు సరైన విజయం అందుకోలేకపోయాడు. కనీసం నలుగురు గుర్తించే సినిమా కూడా చేయలేకపోయాడు. దీంతో బాగా సినిమాలు తగ్గించేసిన ఈ నటుడు, ఇప్పుడు మరో ప్రయత్నం చేస్తున్నాడు.

వారసత్వం వారసులకి సత్తువ నిస్తోందెమో కాని వారిని సినీ పరిశ్రమ అదరించాలంటే వారి స్వయంకృషి కూడా అవసరం. నటనా నైపుణ్యం కమర్షియల్ సినిమాని కావల్సిన మెళుకువలు నేర్చుకుంటూ తమని తాము నటులుగా నిరూపించుకోవాలి. కష్టపడి పనిచేయ్యాలి. వారి కంటూ గుర్తింపు తెచ్చుకోవాలి. అలా గుర్తింపు తెచ్చుకున్న రాంచరణ్, మహేష్ బాబు, అల్లు అర్జున్, ఎన్టీఆర్, పాన్ ఇండియా స్థాయిలో అంతర్జాతీయ వేదికలపైన మెరుస్తున్నారు మన్ననపొందుతున్నారు.

# ఇళయరాజా బయోపిక్...

ఇళయరాజా.. ఈ పేరు తెలియని వారు బహుశా ఉండరేమో. ఆయన పాట వింటే చాలు.. మ్యూజిక్ తో ప్రేమలో పడిపోతాం. దాదావుగా ప్రతీ సంగీతాభిమాని ఇళయరాజాకు ఫ్యానే. 1970లో సంగీత ప్రయాణాన్ని మొదలు పెట్టిన మ్యాస్ట్రో ఇళయరాజా.. తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో ఎన్నో వందల చిత్రాలకు మ్యూజిక్ అందించారు. తన సంగీతంతో యావత్ ప్రపంచాన్ని మంత్రముగ్ధులను చేశారు. ఇప్పటి వరకు 1400 వందలకు పైగా సినిమాలకు మ్యూజిక్ అందించి రికార్డు క్రియేట్ చేశారు ఇళయారాజా. ఏడు వేలకు పైగా పాటలకు బాణీలు కట్టారు. తన ప్రతిభకు గాను అనేక అవార్డులతో పాటు రివార్డులు కూడా పొందారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పద్మ భూషణ్, పద్మ విభూషణ్ వంటి అత్యున్నత పురస్కారాలను అందుకున్నారు. ప్రస్తుతం రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నారు. 80 ఏళ్ల వయసులో కూడా తన మ్యూజిక్ తో అలరిస్తున్నారు. అయితే ఎప్పటి నుంచో ఇళయరాజా బయోపిక్ తెరకెక్కనుందని వార్తలు వస్తున్నాయి. తాజాగా అఫీషియల్ అనౌన్స్మెంట్ వచ్చింది. ఇళయారాజా టైటిల్ తోనే మ్యూజిక్ మ్యాస్ట్రో బయోపిక్ ను అనౌన్స్ చేశారు. ది కింగ్ ఆఫ్ మ్యూజిక్ అని మూవీకి ట్యాగ్ లైన్ ఇచ్చారు మేకర్స్.

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ ఇళయరాజా రోల్ లో యాక్ట్ చేస్తున్నారు. తమిళ డైరెక్టర్ అరుణ్ మాథేశ్వరన్ తెరకెక్కిస్తున్నారు. ఈ



సినిమాను తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా లెవెల్ లో రిలీజ్ చేయనున్నారు. బుధవారం జరిగిన పూజా కార్యక్రమానికి కమల్ హాసన్ ముఖ్య అతిథిగా విచ్చేసి టైటిల్ పోస్టర్ ను లాంచ్ చేశారు. ఈ పోస్టర్‌లో చెన్నై రోడ్ల మీద ఇళయరాజా హార్మోనియం పెట్టె పట్టుకుని ఛాన్స్‌ల కోసం ఎదురుచూస్తున్నట్టు ఉంది. ఈ మూవీని పీకే ప్రైమ్ ప్రొడక్షన్, మెర్క్యూరీ మూవీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ సినిమాలో చాలా మంది తమిళ, తెలుగు స్టార్ నటీనటులు అతిథి పాత్రల్లో కనిపిస్తారని సమాచారం. 2025లో ఈ మూవీ విడుదలయ్యే అవకాశం ఉంది. మరి ఈ ప్రాజెక్టుకు మ్యూజిక్ డైరెక్టర్ ఎవరో తెలుసా? ఇళయరాజానే! తన బయోపిక్ కు తానే మ్యూజిక్ అందించబోతున్నట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అయితే ఈ సినిమాకు ఇంత కంటే పర్ఫెక్ట్ ఛాయిస్ మరొకటి ఉండదేమోనని సినీ పండితులు చెబుతున్నారు. మరేం జరుగుతుందో చూడాలి.

# గేమ్ ఛేంజర్ ఏంటి ఈ డీల్ ఓకేనా

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ్ శంకర్ దర్శకత్వంలో చేస్తున్న గేమ్ చేంజర్ సినిమా గత ఏడాదిలోనే విడుదల కావాల్సింది. కానీ దర్శకుడు శంకర్ మరో సినిమా ఇండియన్ 2తో బిజీగా ఉండడంతో ఈ సినిమా వాయిదా పడుతూ వస్తోంది. నిర్మాత దిల్ రాజు ఎంతో ప్రతిష్టాత్మకంగా భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ సినిమా ఎప్పుడు విడుదలవుతుంది అనే విషయంలో మాత్రం ఇంకా సరైన క్లారిటీ రాలేదు. ఇప్పటివరకు పెద్దగా అప్డేట్స్ కూడా ఇచ్చింది లేదు. విడుదలైన కొన్ని పోస్టర్స్ కూడా అంతంత మాత్రమే అనేలా కామెంట్స్ వచ్చాయి. ఇక బిజినెస్ వ్యవహారాలు ఊపందుకున్నట్లు ఇదివరకే చాలాసార్లు కథనాలు వెలువడ్డాయి. ఇక రీసెంట్ గా ఈ సినిమా డిజిటల్ రైట్స్ గురించి ఒక షాకింగ్ న్యూస్ అయితే వైరల్ గా మారిపోయింది. నిర్మాత దిల్ రాజుకు ఇదివరకే నెట్ ఫ్లిక్స్ నుంచి కొన్ని ఆఫర్లు కూడా వచ్చాయట. అయితే అమెజాన్ ప్రైమ్ పోటీపడి మరి గేమ్ ఛేంజర్ సినిమా డిజిటల్ రైట్స్ హక్కులను భారీ ధరకు కొనుగోలు చేసినట్లుగా టాక్ వినిపిస్తోంది. కేవలం ఒక భాషలోనే కాకుండా పాన్ ఇండియా రేంజ్ లో అన్ని భాషలకు సంబంధించిన డిజిటల్ రైట్స్ ను అమెజాన్ ప్రైమ్ 100 కోట్లకు పైగా ఖర్చు చేసి కొనుగోలు చేసినట్లుగా తెలుస్తోంది. ఇదే నిజమైతే గనక దిల్ రాజుతో పాటు రాంచరణ్ కెరియర్‌లో కూడా ఇది ఒక బెస్ట్ రికార్డుగా నిలుస్తుంది అని చెప్పవచ్చు. అయితే నిజంగానే ఇంత ఈ రేంజ్ లో డీల్ సెట్ అయిందా అంటే నమ్మడానికి కాస్త కష్టంగానే ఉంటుంది. ఎందుకంటే సినిమాలకు ఇప్పటివరకు సరైన భజే క్రియేట్ కాలేదు. తమన్ మ్యూజిక్ అందిస్తున్నాడు అనగానే కొంత నెగిటివ్ టాక్స్ వచ్చాయి. అంతేకాకుండా లీకైన ఒక సాంగ్ కూడా పెద్దగా హైప్ క్రియేట్ చేయలేదు. దీంతో ఫ్యాన్స్ అయితే బ్యాక్ టు బ్యాక్ అప్డేట్స్ తో సినిమాపై హైప్ క్రియేట్ చేయాల్సిన అవసరం ఉంది అని చాలా రోజులుగా కోరుకుంటున్నారు. ఇక దర్శకుడు శంకర్ గేమ్ ఛేంజర్ కంటే ఇండియన్ 2 పైన ఎక్కువగా ఫోకస్ చేస్తున్నాడు అనే కామెంట్స్ కూడా వచ్చాయి. మరోవైపు ఆయనకు కూడా చాలా కాలంగా సక్సెస్ లేదు. అప్పుడెప్పుడో రోబో సినిమాతో సక్సెస్ అందుకున్న శంకర్ ఆ తర్వాత చేసిన స్నేహితుడు, ఐ మనోహరుడు, 2.0 సినిమాలతో బాక్సాఫీస్ వద్ద పెద్దగా లాభాలు అందించలేకపోయాడు. కాబట్టి ఇప్పుడు ఏ లెక్కలో గేమ్ చేంజర్ కు ఊహించని రేంజ్ లో 105 కోట్ల డిజిటల్ డీల్ సెట్ అవుతుంది అనే ప్రశ్న ఎదురవుతుంది. ఆ రేంజ్ లో సెట్టయితే మంచిదే కానీ ఇంకా సరైన అప్డేట్స్ కూడా రానిదే అమెజాన్ ప్రైమ్ ఆ రేంజ్ లో ఆఫర్ చేస్తుందా అనే కామెంట్స్ వస్తున్నాయి. డీల్ సెట్ అయి ఉండవచ్చు.



# నష్టపోయిన నన్ను పైకి లేపింది

కలెక్షన్ కింగ్ మోహన్ బాబు- తిరుపతిలోని యూనివర్శిటీ 32వ యాన్యువల్ డే కార్యక్రమం నిన్నటి రోజున గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసిన సంగతి తెలిసిందే. రెండు కార్యక్రమాలు ఒకే రోజు రావడంతో వేదిక ఒకటైంది. దీంతో ఈ కార్యక్రమానికి మలయాళం స్టార్ మోహన్ లాల్ ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా మోహన్ లాల్ ని ఉద్దేశించి మోహన్ బాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. మోహన్ లాల్ 'కన్నప్ప'లో నటిస్తున్నారు. ఇంకా



పారితోషికం తీసుకోలేదు. అడిగితే ప్రస్తుతానికి వద్దు నటించి వెళ్తానని చెప్పారుట. అలాగే అగ్ర నటులతో విదేశాల్లో షూటింగ్ అంటే వాళ్లతో పాటు ఐదారుగురు అసిస్టెంట్లు కూడా ఉంటారు. వాళ్లని కూడా ఫ్లైట్ లో తీసుకెళ్లాలి. కానీ మోహన్ లాల్ గారు మాత్రం అంత మందికి బధులుగా ఒక్కర్నే తీసుకొస్తా అన్నారు. ఎందుకని అంటే నిర్మాత ఖర్చు పెరగకూడదు. బుల్లి ప్రియాంక నా మ్యాకప్ నేనే వేసుకుంటానని షూటింగ్ కోసం ఒకే అసిస్టెంట్ తో వచ్చారు. అంత గొప్ప మనిషి మోహన్ లాల్. అలాగే ఇద్దరం చాలా కాలంగా మంచి మిత్రులం. కానీ ఇంతవరకూ కలిసి సినిమా చేయలేదు. అందు కే నేనే ఆయన్ని అవకాశం ఇవ్వమని అడుగుతున్నాను. కన్నప్పలో ఇద్దరం కలిసి నటిస్తున్నాం. కానీ కాంబినేషన్స్ సీన్స్ లేవు. అందుకే నీతో నటించే ఒక్క ఛాన్స్ ఇవ్వు అని అడుగుతున్నా. నీ పక్కన ఓ విలన్ రోల్ ఇవ్వు..కానీ నన్ను కొట్టొద్దు. కావాలంటే గట్టిగా అరువు అన్నారు. దీనికి మోహన్ లాల్ బధులిస్తూ తప్పకుండా అన్నారు. హీరోగా ఎన్నో సినిమాలు చేసాను. కానీ నిర్మాతగా సినిమాలు చేసి నష్ట పోయాను. అలాంటి సమయంలో మోహన్ లాల్ చేసిన ఓ సినిమాని తెలుగులో నేను అల్లుడు గారు గా రీమేక్ చేసి హిట్ కొట్టాను. మోహన్ లాల్ సినిమా వల్లే మళ్ళీ నేను కెరీర్ లో సక్సెస్ అయ్యాను' అని అన్నారు.

# ఈ వారం ఓటీటీ, థియేటర్ రిలీజ్‌లు







## ఈ వారం.. ఓటీటీ, థియేటర్స్‌లో సందడి చేసే సినిమాలివే..

ప్రతివారం ఆడియన్స్ కి వినోదాన్ని అందించడం కోసం నిర్మాణ సంస్థలు, డిజిటల్ ఛానల్స్ సినిమాలు, వెబ్ సిరీస్ లని రిలీజ్ చేస్తూ ఉంటాయి. వీటిలో కొన్ని ఆడియన్స్ కి కావాల్సిన ఎంటర్టైన్మెంట్ ని అందిస్తూ పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంటాయి. మరికొన్ని డిజప్పాయింట్ చేస్తాయి. థియేటర్స్ లో కూడా కొత్త కొత్త సినిమాలు ప్రేక్షకుల ముందుకి వస్తాయి. ఈ వారం థియేటర్స్ లో రిలీజ్ కాబోయే సినిమాల సంగతి చూసుకుంటే శ్రీవిష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ లీడ్ రోల్ లో తెరకెక్కిన కామెడీ ఎంటర్టైనర్ ఓం భీమ్ బుష్ మార్చి 22న విడుదల థియేటర్స్ లోకి వస్తోంది. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకి వచ్చిన ట్రైలర్ కి పాజిటివ్ టాక్ వచ్చింది. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో కామిక్ ఎలిమెంట్స్ తో ఈ మూవీ సిద్ధం అయ్యింది. అనన్యా అనే థ్రిల్లర్ మూవీ కూడా మార్చి 22న రిలీజ్ కాబోతోంది. ఆశీష్ గాంధీ లీడ్ రోల్ లో నటించిన హద్దులేదురా మూవీ మార్చి 22న ప్రేక్షకుల ముందుకి వస్తోంది. వీటిలో ఏ చిత్రం ఆడియన్స్ ని కనెక్ట్ అవుతుందనేది వేచి చూడాలి. ఇక ఓటీటీలో స్ట్రీమింగ్ కాబోయే సినిమాల సంగతి చూసుకుంటే ఆహాలో శివ కందుకూరి నటించిన ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ మూవీ భూతద్ధం భాస్కర్ నారాయణ మార్చి 20 నుండి స్ట్రీమింగ్ కాబోతోంది. డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ఓజ్లర్ మార్చి 20 నుండి అందుబాటులో ఉండనుంది. హిందీ మూవీ లూటేరా మార్చి 22 రిలీజ్ కాబోతోంది. నెట్ ఫ్లిక్స్‌లో 3 బాడీ ప్రాబ్లమ్ వెబ్ సిరీస్ మార్చి 21 నుండి లైవ్ లోకి రాబోతోంది. హృతిక్ రోషన్ నటించిన యాక్షన్ స్పై థ్రిల్లర్ ఫైటర్ మార్చి 21న నెట్ ఫ్లిక్స్ లో రిలీజ్ కానుంది. పుష్ప స్టార్ తో 2 సినిమాలు సూపర్ స్టార్ రజినీకాంత్ కీలక పాత్రలో నటించిన లాల్ సలామ్ తమిళ, తెలుగు వెర్షన్స్ మార్చి 22 నుండి అందుబాటులోకి రానున్నాయి. అమెజాన్ ప్రైమ్ హిందీ వెబ్ సిరీస్ ప్లే గ్రౌండ్ మార్చి 17 నుండి అందుబాటులోకి వచ్చింది. తమిళ్ మూవీ మరక్కుమ నెంజాం మార్చి 19 నుండి స్ట్రీమింగ్ కానుంది. హిందీ మూవీ ఏ వతన్ మేరే వతన్ మార్చి 21 నుండి ప్రసారం అవ్వనుంది. హాలీవుడ్ మూవీ రోడ్ హౌస్ మార్చి 21 విడుదల అవుతోంది. బుక్ మై షోలో హాలీవుడ్ మూవీ ఫ్రాయిడ్స్ లాస్ట్ సెషన్ మార్చి 19 నుండి స్ట్రీమింగ్ లోకి వస్తోంది. జియో సినిమాలో ఆస్కార్ అవార్డు విన్నింగ్ మూవీ ఓపెన్ హైమర్ మార్చి 21 నుండి అందుబాటులోకి రాబోతోంది. ఈటీవీ విన్ హర్ష లీడ్ రోల్ చేసిన సుందరం మాస్టర్ మార్చి 22 నుండి లైవ్ లోకి వస్తోంది. ఓటీటీలో స్ట్రీమింగ్ కాబోతున్న సినిమాలు : ఆహా : 4) భూతద్దం భాస్కర్ నారాయణ : మార్చి 20 నుండి స్ట్రీమింగ్ డిస్నీ ప్లస్ హాట్ స్టార్ : 5) ఓజ్లర్ : మార్చి 20 నుండి స్ట్రీమింగ్ 6) లూటేరా (హిందీ) : మార్చి 22 నుండి స్ట్రీమింగ్ నెట్ ఫ్లిక్స్ : 7) 3 బాడీ ప్రాబ్లమ్ (వెబ్ సిరీస్) : మార్చి 21 నుండి స్ట్రీమింగ్ 8) ఫైటర్ (హిందీ) : మార్చి 21 నుండి స్ట్రీమింగ్ 9) లాల్ సలామ్ : మార్చి 22 నుండి స్ట్రీమింగ్ అమెజాన్ ప్రైమ్ 10) ప్లే గ్రౌండ్ (హిందీ సిరీస్) : మార్చి 17 నుండి స్ట్రీమింగ్ 11) మరక్కుమ నెంజాం (తమిళ) : మార్చి 19 నుండి స్ట్రీమింగ్ 12) ఏ వతన్ మేరే వతన్ (హిందీ) : మార్చి 21 నుండి స్ట్రీమింగ్ 13) రోడ్ హౌస్ (హాలీవుడ్) : మార్చి 21 నుండి స్ట్రీమింగ్ బుక్ మై షో 14) ఫ్రాయిడ్స్ లాస్ట్ సెషన్ (హాలీవుడ్): మార్చి 19 నుండి స్ట్రీమింగ్ జియో సినిమా 15) ఓపెన్ హైమర్ (హాలీవుడ్) : మార్చి 21 నుండి స్ట్రీమింగ్ ఈటీవీ విన్ 16) సుందరం మాస్టర్: మార్చి 22 నుండి స్ట్రీమింగ్.

## ఆ ఓటీటీ మీట్ వెనుక లెక్కేంటి? ఏం చేయబోతున్నారు?

**ఓటీటీ మార్కెట్ మునుపటి కంటే మందకొడిగా సాగుతోన్న సంగతి తెలిసిందే. మార్కెట్ లో పోటీ పెరగడంతో ఓటీటీలు కిందామీదా పడుతున్నాయి. సినిమాలు కూడా తొందరపడి కొనలేని పరిస్థితి. జియో సినిమా-డిస్నీ+హాట్ స్టార్ రెండూ వీలినమైన అంశం ఇతర ఓటీటీలకు సవాల్ గా మారింది. 23 కోట్ల 3 లక్షలు మంది చందాదారులు ఈ గ్రూపు లోకి వచ్చేసారు. ఈ స్థాయి సమీకరణ ప్రపంచవ్యాప్తంగా ఎక్కడా కనిపించదు. రిలయన్స్-డిస్నీ విలీనం భారతదేశంలో వినోద వీక్షణానుభవాన్ని పూర్తిగా మార్చగలదని అంచనా వేస్తున్నారు.**


ఆయా విలీన సంస్థలతో మిగతా ఓటీటీలు పోటీ పడటం అన్నది సామాన్యవిషయం కాదు. ఎంత భారీ నెట్ వర్క్ ని కలిగి ఉన్నా రిలయన్స్ ధీటుగా మిగతా సంస్థలు నిలబడతాయా? అన్న సందేహాలు సైతం తెరపైకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆమెజాన్ ప్రైమ్ వీడియో కొత్త స్ట్రాటజీకి తెర తీసినట్లు తెలుస్తోంది. ఈనెల 19న అమెజాన్ వాణిజ్య రాజధాని ముంబైలో భారీ మీట్ ని ఏర్పాటు చేసింది. ఓ క్యూ అండ్ ఏ సెషన్ పేరుతో ఓ కార్యక్రమం నిర్వహిస్తుంది. ఈ వెంట్ కి అన్ని సినీ పరిశ్రమల దిగ్గజాలు..దర్శక-నిర్మాతలు..కొద్ది మంది హీరోలు...ముఖ్యమైన పారిశ్రామిక వేత్తలు...రాజకీయ నాయకులు...దేశంలో ఉన్న అన్నీ మీడియా సంస్థలు హాజరవుతున్నాయి. ఆ రోజు రాత్ర భారీ పార్టీని ఏర్పాటు చేసింది. టాలీవుడ్ నుంచి ముఖ్యమైన వారంతా హాజరవుతున్నారని సమాచారం. ఫండ్స్ లేవని..సినిమాలు కొనడం తగ్గించారని ఇప్పటికే ఆమెజాన్ పై ఓ రూమర్ వైరల్ అవుతోంది. అమెజాన్ లాంటి పెద్ద సంస్థ పై ఇలాంటి రూమర్ పడే సరికి ఒక్కసారిగా అలెర్ట్ అయినట్లు కనిపిస్తుంది. పై సందేహాలన్నింటిని నివృాఎత్తి చేయడానికే ముంబై లో మీట్ ఏర్పాటు చేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఇతర ఓటీటీ లతో అమెజాన్ ఎలా పోటీ పడబోతుంది? మార్కెట్ లో అమెజాన్ రేంజ్ ని ఈవెంట్ లో చాటిచెప్పే అవకాశం ఉంది. మరి అత్యవసర మీట్ వెనుక అసలు సంగతి ఏంటి? అన్నది 19న క్లారిటీ వస్తుంది.

## ప్రైమ్ వీడియోస్‌లో రానా

కాఫీ విత్ కరణ్' షోతో కరణ్ జోహార్ నేము, ఫేము ఎంతగా దూసుకెళ్లాయో చెప్పాల్సిన పని లేదు. బిగ్ బాస్ హోస్టకు ధీటుగా అంతకుమించి సెలబ్రిటీ టాక్ షోలతో చాలామంది స్టార్లు పేరు తెచ్చుకున్నారు. ఈ జాబితాలో అమితాబ్, కమల్ హాసన్, నాగార్జున, ఎన్టీఆర్ సహా పలువురు అగ్ర తారలు ఉన్నారు. నేటితరం స్టార్లు కూడా హోస్ట్ లుగా అత్యద్భుతంగా రాణించారు. అన్ని సినీపరిశ్రమల్లో ప్రముఖ స్టార్లు బుల్లితెర, ఓటీటీ తెరలపై హోస్ట్ లుగా కొనసాగుతున్నారు. వీటిలో మెజారిటీ భాగం సెలబ్రిటీ టాక్ షోలే. అయితే ఎన్ని షోలు ఉన్నా కానీ, కాఫీ విత్ కరణ్ గురించి ప్రత్యేకంగా మాట్లాడు కుంటారు. ప్రజల్లో అంతగా పాపులరైన ఏకైక సెలబ్రిటీ టాక్ షోగా ఇది రికార్డులకెక్కింది. అయితే మళ్లీ అలాంటి ఒక షోని సౌత్ లో రీక్రియేట్ చేయడం కోసం చాలా మంది ప్రయత్నించారు కానీ ఆశించినంత రేంజుకు చేరలేకపోయారు. ముఖ్యంగా ఆల్ రౌండర్ ట్యాలెంట్ రానా దగ్గుబాటి నంబర్ .1 యారీ లాంటి షోతో హోస్టగాను రాణించాడు. ఈ షోలో తన ఇండస్ట్రీ స్నేహితులందరినీ ఇంటర్వ్యూలు చేసాడు రానా. ఓటీ టీలో యావరేజ్ అనిపించు కుంది. నాలుగేళ్ల క్రితం రానా తన సొంత యూట్యూబ్ ఛానెల్ని ప్రారంభించి పాడ్కాస్ట్లతో కంటెంట్ ని వుల్ చేయాలని ప్రయత్నించాడు. అమెజాన్ ప్రైమ్ వీడియో కోసం ఇలాంటి ఒక షోను హోస్ట్ చేస్తూ ఆశ్చర్యపరిచాడు రానా. ఈ రోజు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రైమ్ వీడియో ప్రతినిధులు రానా హోస్ట్ గా టాక్ షోని నిర్మించనున్నట్టు ప్రకటించారు. ది రానా కనెక్షన్ పేరుతో సాగే ఈ షోలో ఇండస్ట్రీలో సన్నిహితులందరినీ దగ్గబాబి రానా ఇంటర్వ్యూలు చేస్తాడు. అయితే రానా పాత సీసాలో కొత్త సారాయి ఒంపుతాడా? లేక కొత్త సీసాలో పాత వైన్ నింపుతాడా? అన్నది వేచి చూడాలి.

# భూకైలాస్‌కు 66 ఏళ్లు





**తెలుగు చిత్ర సీమలో అజరామరంగా నిలిచిన అలనాటి మేటి పౌరాణిక చిత్రం భూ కైలాస్ మార్చి 20కి 66 వసంతాలు పూర్తి చేసుకుంది. నేటికీ అద్భుత చిత్ర రాజంగా తెలుగు సినీ ప్రేక్షకుల హృాదయాలలో చిరస్థాయిగా నిలిచి పోయింది.**

ఎ.వి.ఎం. సంస్థ నిర్మించిన ఎన్నో ఆణి ముత్యాల్లో అజరామరంగా నిలిచిపోయిన పౌరాణిక చిత్రం 1958లో విడుదలైన భూకైలాస్. అలనాటి తెలుగు సినీ అగ్ర కథానాయకులు అయిన ఎన్టీఆర్ ఏఎన్నార్, కథా నాయిక జమున, బి. సరోజా దేవి, ప్రతి నాయకుడు ఎస్వీ రంగారావు, వృాఎద్ద పాత్రల సోషలిస్టు హేమలతల మేలు కలయికతో నిర్మితమైన పౌరాణిక చిత్ర రాజం న భూతో న భవిష్య తిగా నిలిచింది. భూకైలాస్ కథను 1958లో అదే ఏ.వి.యం. సంస్థ తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో నిర్మించింది. తెలుగు చిత్రంలో యన్.టి.రామారావు (రావణా సురుడు), అక్కినేని నాగేశ్వరరావు (నారదుడు), జమున (మండోదరి), ఎస్.వి.రంగారావు (మండోదరి తండ్రి), హేమలత (కైకేయి) ప్రధాన పాత్రలు పోషించగా కన్నడ చిత్రంలో రాజ్ కుమార్, కల్యాణ్ కుమార్, బి.సరోజాదేవి, నటించారు.

కన్నడ చిత్ర రంగంలో నటుడు, దర్శకుడుగా వినుతికెక్కిన ఆర్.నాగేంద్రరావు ఆ రోజుల్లో విజయ వంతంగా ప్రదర్శించిన ఏ.విమెయ్యప్పన్ 1940లో తెలుగులో భూకైలాస్ చిత్రాన్ని నిర్మించారు. దానికి మరాఠీ కి చెందిన సుందరరావు నడకర్ణి దర్శకుడు, నిర్మాత తమిళుడు, నటీ నటులు కన్నడకు చె ం ది న







నా ట క ం భూకైలాస్, దాని ఆధా ర ం గా ఆర్.నాగేంద్రరావు, యం.వి. సుబ్బయ్య నాయుడు, లక్ష్మీ బాయి ప్రధాన పాత్రధారులు. కథను అత్యంత రసవత్త రంగా తెరకు అనువదించారు దర్శకుడు కె.శంకర్. 1940 నాటి చిత్రానికి ఆర్.సుదర్శనం, ఆయనతో బాటు ఆర్.గోవర్ధనం కూడా కలిసి సంగీతా న్ని అందించారు. రావణుని కాలం నాటి సెట్స్ ను అందంగా తెరపై ఆవిష్కరించిన ఘనత కెమెరామన్ మాధవ్ కే దక్కుతుంది. 1958 నాటి రెండవ సినిమాలో రావణా సురుడుగా ఎన్.టి.రామారావు; నారదుడుగా అక్కినేని నాగేశ్వర రావు; మండోదరిగా జమున; మయాసు రుడు (మండోదరి తండ్రి)గా ఎస్.వి.రంగారావు; కేకసి (రావ ణుని తల్లి)గా హేమ లత; పరమ శివుడుగా నాగ భూషణం; పార్వతీ దేవిగా బి.సరోజాదేవి; అద్భుత నటనా కౌశలాన్ని ప్రదర్శించారు.

సముద్రాల రాఘువాచార్య కథ, గీత, సంభాషణా రచయితగా చేసిన కృాఎషి ఆయన ప్రతిభకు పరాకాష్టగా నిలిచింది. రాముని అవతారం రఘుకుల సోముని అవ తారం అనే ఒక్క పాట తార్కాణంగా నిలుస్తుం ది. ఈ పాటలో రాముని అవతార వైశిష్ట్యాన్ని చూపించారు. దేవదేవ ధవళాచల మందిర, జయజయ మహాదేవా, తగునా వరమీయా ఈ నీతి దూరునకు.. వంటి పాటలు ఘంటసాల వెంక టేశ్వర రావు గళంలో జీవం పోసు కున్నాయి. సుందరాంగా అందు కోరా, మున్నీట పవళించు నాగశయనా వంటి పాటలు కూడా ఆణి ముత్యాలే. ఆర్.సుదర్శనం, ఆర్.గోవర్ధనం కలసి ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఈ చిత్రాన్ని మరపురాని మనోజ్ఞ దృాఎశ్య కావ్యంగా మలచిన ఘనత దర్శకుడు కె.శంకర్కు దక్కుతుంది.

# ఆందాల బొమ్మ భలే మెరిసెన్ ఆమె అనుపమ

అనుపమా పరమేశ్వరన్ పేరు గురిం చి ప్రత్యే కమైన పరిచయం అవసరం లేదు. ప్రేమమ్ సినిమాతో తెలుగులో అడుగుపెట్టిన ఈమళయాళ బ్యూటీ.. ఆ తరువాత వచ్చిన అఆ(ఆ.ఆఆ) సినిమాతోమంచి విజయాన్ని అందుకుంది. అక్క డినుండి వెనక్కి తిరిగిచూసుకోలేదు అనుపమా. వరుసగా క్రేజీ ప్రాజెక్టులలోఅవకాశాలు అందుకొని స్టార్ బ్యూ టీల లిస్టులో చేరిపోయింది.అయితే ఆ మధ్య కాస్త బ్రేక్ తీసుకున్న అనుపమా.. తరువాత నుండి గ్లామర్ షోతో రెచ్చిపోతోం ది. అప్ప టి వరకు పద్ధతిగాసినిమాలు చేసిన ఆమె.. రౌడీ బాయ్స్ సినిమా నుండి గ్లామర్డోస్‌ను పెంచేసింది. అనుపమ పరమేశ్వరన్ అంటే హోమ్లీ క్యారెక్టర్లకు పెట్టింది పేరు. గ్లామర్ ఒకలబోయడంతో పాటు రొమాంటిక్ సీన్లకు దూరంగా ఉండే ఈ బ్యూటీ.. ఇప్పుడు పంధాని మార్చి ఆందాల డోస్ పెంచుతోంది టిల్లు గాడితో రెచ్చిపోయి రొమాన్స్ చేసింది. మొన్నామధ్య రౌడీ బాయ్స్ సినిమాలో లిప్ లాక్‌తో షాకిచ్చిన అనుపమ.. ఇప్పుడు డీజే టిల్లు స్క్వేర్ సినిమాలో అనుపమ పరమేశ్వర్ బోల్డ్ క్యారెక్టర్ చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ సినిమా నుంచి మరో సాంగ్ రిలీజ్ చేశారు. ఈ వేడుకలో తన రొమాంటిక్ రోల్ పై అనుపమ ఇంట్రెస్టింగ్ కామెం ట్స్ చేసింది. బోల్డ్ గా నటించడంపై ఆమె స్పందించింది. మీకు బిర్యానీ అంటే ఇష్టమా? అలాఅని ప్రతి రోజు బిర్యానీ తినలేము కదా..? బోర్ కొట్టేస్తుంది. అలాగే నాకు కూడా రొటీన్ పాత్రలు చేసి చేసి బోర్ వచ్చింది. అందుకే ఇలా ట్రై చేశా అని చెప్పేసింది అనుపమ.అన్ని రకాల రకాల క్యారెక్టర్లు చేసేందుకు తాను ఇష్టపడతానని, డైరెక్టర్ ఇచ్చిన పాత్రను 100 శాతం చేయడమే తన డ్యూటీ అని అనుపమ పరమేశ్వరన్ తెలిపింది.





ఈ వారం సూర్యచిత్ర కథానాయిక

## ప్రాతతోనే ఆమెకు పోటి ఆంటున్న అనుశ్రీయ త్రిపాఠి

ఇటీవల విడుదలైన రజాకార్ సినిమాలో తన పాత్రకు గొప్పగా ప్రశంసలు దక్కడం చాలా ఆనందంగా ఉందని ఈ సినిమాలో కీలక పాత్రలో నటించిన నటి అనుశ్రీయ త్రిపాఠి తెలిపారు చరిత్రలో తెలంగాణ సాయుధ పోరాటానికి ప్రత్యేక స్థానం ఉంది. ప్రజలే సాయుధులై కదన రంగంలోకి దూకి చేసిన పోరాటం.. ఇప్పటికీ సజీవం. అలాంటి కథను రజాకార్ రూపంలో భావోద్వేగభరితంగా తెరపై చూపించిన ప్రయత్నానికి ప్రేక్షకుల నుంచి వస్తున్న అద్భుతమైన స్పందన ఆనందాన్ని ఇచ్చింది. ఈ చిత్రంలో నా పాత్రకు వస్తున్న ఆదరణ చాలా సంతోషాన్ని ఇచ్చిందిఅని అనుశ్రీయ త్రిపాఠి అన్నారుఈ సినిమాలో నిజాం భార్యగా ప్రాత్రతో పోటీపడి నటించారు ఇందులో వున్న ఏకైక గ్లామర్ రోల్ బలమైన కథ, పాత్రతో నా కెరీర్ ప్రారంభం కావడంతో ఆమెకు మరిన్ని అవకాశాలు కల్పించేదుకు మార్గాన్ని సుగమనంచేసింది కల నెరవేరినట్లయింది. ఈ పాత్ర కోసం మూడు నెలలు పాటు మెథడ్ ట్రైనింగ్ కూడా తీసుకుంది. కాలేజి రోజుల నుంచే నటనపై తనకు ఆసక్తి వుండేది.. 2018లో చత్తీస్ ఘడ్ నుంచి మిస్ ఇండియా పోటిల్లో కూడా పాల్గొకాలేజి పూర్తయిన తర్వాత సివిల్స్ కి చదవాలని తండ్రి కోరిక అయితే నటిని కావాలనే కోరిక బలంగా వుండడంతో . ఆ కలని నెరవేర్చడం కోసం హైదరాబాద్ చేరింది . ఇక్కడ థియేటర్స్ వర్క్ షాప్స్ లో తర్ఫీదు పొంది . ఈ సినిమా లో పాత్ర కోసం దర్శకుడిని సంప్రదించింది అప్పుడు ఆయన నిజాం భార్యగా నటించే పాత్ర కోసం వెదుకుతున్నారు. ఆ పాత్రకు నేను సరిపోతానని భావించారుఅని అనుశ్రీయ త్రిపాఠి తెలిపారు. కాలేజి రోజుల నుంచే నటనపై తనకు ఆసక్తి వుండేది.. 2018లో చత్తీస్ ఘడ్ నుంచి మిస్ ఇండియా పోటిల్లో కూడా పాల్గొది . తనకు రణబీర్ కపూర్, రామ్ చరణ్ ల నటన అంటే చాలా ఇష్టమని.. రామ్ చరణ్ గారిలో ఇంటెన్స్ ఎమోషన్ ని చాలా ఇష్టం.





# యూత్‌కి గాలం వేయడానికి ఓటీటీ ఎత్తుగడ

ఓటీటీ రంగంలో పోటీ గురించి తెలిసిందే. దిగ్గజ కార్పొరేట్ కంపెనీలు వందల వేల కోట్ల పెట్టుబడులతో ఓటీటీ రంగంలో సత్తా చాటుతూ ముందుకు దూసుకెళుతున్నాయి. స్మార్ట్ యుగంలో వినోదం ఓటీటీల చేతికి చిక్కింది. ముఖ్యంగా యువతరానికి ఓటీటీ గొప్ప వెసులుబాటు సాధనం. అందుకే ఈ రంగం దినదినాభివృాఎద్ధి చెందుతోంది. ఇటీవలే ప్రముఖ ఓటీటీ దిగ్గజం ప్రైమ్ వీడియోస్ భారీ ప్రకటన చేసింది. తాము రిలీజ్ కి సిద్ధం చేస్తున్న ఒరిజినల్ కంటెంట్ గురించి వెల్లడించింది. ఇందులో సినిమాలు, వెబ్ సిరీస్లు, డిజిటల్ డైరెక్ట్ రిలీజ్ సినిమాలు...టాక్ షోలు ఉన్నాయి. హరి హర వీర మల్లు, గేమ్ ఛేంజర్, ఫ్యామిలీ స్టార్, తమ్ముడు, ఓం భీమ్ బుష్ సినిమాలు ఈ వేదికపైనే స్ట్రీమింగ్ కానున్నాయి. పవన్ కల్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ ని అమెజాన్ ప్రైమ్ ఛేజిక్కించుకుంది. ఇరుగు పొరుగు భాషల నుంచి భారీ చిత్రాలు కాంతరా: అధ్యాయం 1, త్వరలో రానున్న సూర్య కంగువ చిత్రాలు కూడా ఉన్నాయి. హిందీ నుండి డాన్ 3, సిద్ధార్థ్ మల్హోత్రా యోధా, తేరీ వతన్ మే ఉల్జా జియా, ఇక్కిస్, స్త్రీ 2, అశ్వత్థామ, షూజిత్ సిర్కార్ కొత్త సినిమా, సాంకీ, బాఘీ 4, హౌస్ఫుల్ 5, చందు ఛాంపియన్, గ్రౌండ్ జీరో, బ్యాడ్ న్యూజ్, యుద్ర, అగ్ని, సింగం 3 ఇలా పలు చిత్రాలు స్ట్రీమ్ అవుతాయి. ప్రైమ్ వీడియో ఒరిజినల్స్ లో వతన్ మేరే వతన్, చోరీ 2, సుబేదార్, సూపర్మెన్ ఆఫ్ మాలెగాన్, బీ హ్యాపీ, ది మెహతా బాయ్స్, ఉప్పు కప్పురంబు వంటి చిత్రాలు ఉన్నాయి. పెద్ద ప్లానే వేశారుగా! వెబ్ సిరీస్ల విషయానికి వస్తే... సిటాడెల్ భారతీయ వెర్షన్, ది ఫ్యామిలీ మ్యాన్ 3, మీర్జాపూర్ 3, పంచాయత్ 3, పాతాళ్ లోక్ 2, బందిష్ బాండిట్స్ 2, మా కా సమ్, వాక్ గర్ల్స్, జిద్దీ గర్ల్స్, బ్యాండ్ వాలే, దిల్ దోస్తీ డైలమా, ఫాలో కర్ లో యార్, ది ట్రైబ్, కాల్ మి బే, డేరింగ్ పార్ట్నర్స్, ఇన్ ట్రాన్సిట్, అంధేరా, దల్దాల్, ది రివల్యూషనరీస్, ఖౌఫ్, ది గ్రేట్ ఇండియన్ కోడ్, రంగీన్, మట్కా కింగ్, దుపాహియా, అరేబియా కడలి, ధూత 2, శివరాపల్లి , ఇన్స్పెక్టర్ రిషి, గ్యాంగ్స్-కురుతి వునల్, సుజల్ ది వోర్టెక్స్ 2, తలైవెట్టియాన్ పాలయం, ఫాల్అవుట్ లాంటి భారీ సిరీస్ లు స్ట్రీమింగ్ కావడం ఆసక్తికరం. ది రానా కనెక్షన్ పేరుతో తెలుగు టాక్ షోని ప్రారంభించనున్నారు.






# అలాంటి చైల్డ్ ఆర్టిస్ట్ తెరపైన హీరోయిన్‌గా

చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ ప్రారంభించిన చాలా మంది ఇదే రంగంలో కొనసాగడానికి ఆసక్తి చూపిస్తున్నారెంతో మంది. అందరికీ అవకాశాలు రావడం లేదు గానీ వచ్చిన వారు మాత్రం సద్వినియోగం చేసుకుని సక్సెస్ అవుతున్నారు. చిన్నప్పటి నటనకు..పెద్దైన తర్వాత నటనకి చాలా వ్యత్యాసం ఉండటంతో వాళ్లు చైల్డ్ ఆర్టిస్టులని చెబితే తప్ప గుర్తు పట్టని సన్నివేశం కనిపిస్తుంది. అలాంటి చైల్డ్ ఆర్టిస్ట్ తెరపై హీరోయిన్ గా కనిపించేసరికి ఏముంబై నుంచో...బెంగుళూరు నుంచో దిగింది అనుకోవడం తప్పు! తెలుగు అమ్మాయి అని గెస్ చేయలేని పరిస్థితి. పెద్ద ప్లానే వేశారుగా! తాజాగా నిత్యాశెట్టి ఫోటో షూట్ ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది. నిత్య ఆకట్టుకునే షూట్ అది. సొగ సైన ఔట్ ఫిట్ లో అమ్మడు ఒదిగిన వైనం కవ్వించేస్తుంది. చుట్టూ గ్రీనరీ మధ్యలో నిత్య అమ్మడు ముస్తాబైన విధానం ప్రతీది ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం ఈ ఫోటో షూట్ నెట్టింట వైరల్ అవుతుంది. నిత్యాశెట్టి ఫోటో చూసి ఏ నార్త్ బ్యూటీనో అనుకుని అంతా కన్ ఫ్యూజ్ అవుతున్నారు. ఆమె తెలుగు పిల్లే అంటూ వివరణ ఇచ్చుకోవాల్సి వస్తోంది. ఇంతకీ నిత్యాశెట్టి ఎవరో ఇప్పటికైనా గుర్తు పట్టారా? ఆమె ఎవరో కాదు కోడిరామకృాఎష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన 'దేవుళ్ళు' సినిమా లోని చైల్డ్ ఆర్టిస్ట్. అందులో మాస్టర్ నందన్- బేబీ నిత్య ప్రధాన పాత్రలో నటించిన సంగతి తెలిసిందే. ఆ నిత్యనే ఇప్పుడు పెద్దదైంది? నేను హీరోయిన్ కి ఏం తక్కువ కాదంటూ 'నువ్వు తోపు రా'.. 'పిట్టా కథ' ..'వాంటెడ్'.. 'పండుగాడు' లాంటి సినిమాల్లో నటించింది ఈ చిన్నది. కానీ ఇంకా సరైన సక్సెస్ పడలేదు. దీంతో అవకాశాలకు దూరమవుతుంది. అందుకే ఇలా చిచ్చర పిడుగులా చెలరేగింది. తాజా ఫోటో షూట్ తో మరింత వెలుగు లోకి వస్తోంది.

# ఉర్ఫీ చుట్టూ ఉపగ్రహాలు రౌండేస్తున్నాయ్

స్టైల్ కా బాప్ ఉర్ఫీ జావేద్ గురించి పరిచయం అవసరం లేదు. తనదైన శైలి డ్రెస్సింగ్ స్టైల్ తోనే తనకం టూ ఓ ప్రత్యేకమైన ఇమేజ్ ని క్రియేట్ చేసుకుంది. రొటీన్ కి భిన్నమైన డ్రెస్సులు ధరించడంతో అమ్మడు అంత పాపులర్ అయింది. బాలీవుడ్ లో ఎంతో మంది హీరోయిన్లు ఉన్నారు. కానీ వాళ్లను మించిన పాపు లారిటీ కేవలం డ్రెస్సింగ్ స్టైల్ తోనే అందుకుంది. ఆమె ఫాలోయింగ్ ఏ స్థాయికి చేరిందంటే చివరికి కొంత మంది హీరోయిన్లు ఉర్ఫీని చూసి కుళ్లుకునేంత అనడంలో అతిశయోక్తి లేదు. ప్రపం చంలోనే తనలా స్టైలింగ్ కాలేరని ఎన్నోసార్లు రుజువు చేసింది. ఆ డిజైనర్ దుస్తులతో అమ్మడు పబ్లిక్ లో చేసేహడావుడి అంతా ఇంతా కాదు. ఇలాంటి డ్రెస్సులేసుకుని ఎందుకు జనాల్లో తిరుగున్నావ్ అంటే? మామూలు క్లాత్ బట్టలైతే తన ఒంటికి పడదని..శరీరానికి ఎలర్జీ ఉందని. .ఇది తనకి దేవుడు పెట్టిన శాపమంటూ చెబుతుంది. తొలుత ఇదంతా నిజమే అని అంతా నమ్మారు. కానీ తర్వాతే అర్ధమైంది ఇదంతా కహానీ అని. విమర్శల నుంచి ఎస్కేప్ అవ్వడం కోసం అలా అబద్ధం చెప్పింది. కేవలం పాపులారిటీ కోసమే అలాంటి దుస్తుల్లో కనిపిస్తుంటుంది. తాజాగా అమ్మడు ఓ గౌను ధరించింది. అందులో అచ్చంగా బుట్టబొమ్మలాగే ఉంది. ఆ సంగతి నడుం దగ్గర నుంచి కాళ్ల వరకూ ఎత్తుగా ఉన్న గౌను లోపల ఉపగ్రహాలవలే కనిపిస్తున్నాయి. గ్రహాల చుట్టూ ఉపగ్రహాలు ఎలా తిరుగుతాయో? ఉర్ఫీ అనే గ్రహం చూట్టు లోపల ఉన్నా ఆ ఉప గ్రహాలు అలాగే తిరుగుతున్నట్లు కనిపిస్తుంది. కింద నుంచి పొగ ఎఫెక్ట్ ని గమనించ వచ్చు. సూర్యుడ్ని కేంద్రంగా చేసుకుని గ్రహాలు..ఉపగ్రహాలు తిరగుతున్నట్లే ఉంది సుమీ. అచ్చంగా కోపర్నీ కస్ ప్రతిపాదించిన సూర్యకేంద్ర సిద్ధాంతమే కనిపిస్తోం దిక్కడ. ఇన్ని చేస్తున్నా ఉర్ఫీ కి మాత్రం బాలీవుడ్ లో అవకాశాలు రావడం లేదు. ఇప్పుడు వచ్చి సినిమాలు చేయడం కన్నా ఇంతకు మించి పాపులారిటీ అయితే దక్కదు.



# ప్రశాంత్ నెక్స్ట్ మూవీ

ప్రశాంత్ వర్మ.. సినీ ఇండస్ట్రీలో ఇది పేరు కాదు ఒక బ్రాండ్. థియేటర్లలో విడుదల చేసింది నాలుగే నాలుగు సినిమాలు. కానీ సినీ పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. యువ కథానాయకుడు తేజ సజ్జా లీడ్ రోల్ లో హనుమాన్ మూవీ తెరకెక్కించి తన క్రేజ్ ను ఓ రేంజ్ లో పెంచుకున్నారు. సంక్రాంతికి విడుదలైన ఈ చిత్రం.. బాక్సాఫీస్ వద్ద సృష్టించిన రికార్డులు అన్నీ ఇన్నీ కావు. మేకర్స్ తోపాటు బయర్స్ కు లాభాల పంట పండించిన ఈ సినిమా.. ఇటీవల ఓటీటీలోకి వచ్చింది. థియేటర్ లో విడుదలైన రెండు నెలల తర్వాత ఓటీటీలోకి రావడం బహుశా ఈ మధ్యకాలంలో ఇదే తొలిసారి. సూపర్ హీరో కాన్సెప్ట్ తో హనుమంతుడి బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కిన ఈ మూవీ.. డిజిటల్ మీడియాలో కూడా రికార్డులు సృష్టిస్తోంది. అయితే ఈ సినిమా తర్వాత ప్రశాంత్ వర్మ కొత్త చిత్రాలపై అందరి దృష్టి పడింది. హనుమాన్ మూవీకి సీక్వెల్ గా జై హనుమాన్ రానుందని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. జనవరిలో అయోధ్య రామయ్య ప్రాణ ప్రతిష్ఠ రోజు ప్రీ ప్రొడక్షన్ వర్క్ కూడా స్టార్ చేశారు ప్రశాంత్ వర్మ. దీంతో ఈ సినిమా వచ్చే ఏడాది రిలీజ్ అవుతుందని అంతా భావిస్తున్నారు. సీక్వెల్ లో హనుమంతుడిదే మెయిన్ రోల్ అని, అందుకోసం ఓ స్టార్ హీరోను ఎంచుకోనున్నట్లు ఇప్పటికే పలుమార్లు చెప్పారు ప్రశాంత్ వర్మ. ఇప్పుడు తాను నెక్స్ట రిలీజ్ చేయబోయే సినిమా విషయంలో ప్రశాంత్ వర్మ కొత్త నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. జై హనుమాన్ లోని మెయిన్ రోల్ కోసం ఇంకా ఎవరినీ సెలెక్ట్ చేయలేదట. దీంతో ఆయన దృష్టి ఇప్పుడు.. ఆక్టోపస్ మూవీ వైపు మళ్లిందట. ఈ సినిమా కోసం చాలా కాలంగా వర్క్ చేస్తున్నారు ప్రశాంత్ వర్మ. హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ లీడ్ రోల్ లో నటిస్తోంది. వుష్ప స్టార్ తో 2 సినిమాలు ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ 65 శాతం పూర్తయింది. దీంతో ఈ మూవీని 2024లో రిలీజ్ చేయాలని ప్రశాంత్ వర్మ భావిస్తున్నారట. అయితే కొన్ని రోజుల క్రితం..



మరో సూపర్ హీరో మూవీని కూడా అనౌన్స్ చేశారాయన. ప్రముఖ నిర్మాత డీవీవీ దానయ్య కుమారుడు కళ్యాణ్ దాసరి హీరోగా డెబ్యూ మూవీ అధీరను ప్రకటించారు. గ్లింప్స్ ను కూడా రిలీజ్ చేసి 2024లో విడుదల చేయనున్నట్లు తెలిపారు. తనకు ఉన్న లైటింగ్ పవర్ తో ఆ సూపర్ హీరో ఏం చేశారన్నది అధీర కథ. ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ కూడా మొదలైంది. ఏదేమైనా హనుమాన్ తర్వాత ప్రశాంత్ వర్మ సినిమాలపై ఓ రేంజ్‌లో బజ్ క్రియేట్ అయింది. ఇప్పుడు ఓ వైపు అధీర, మరోవైపు జై హనుమాన్, ఇంకోవైపు ఆక్టోపస్.. మరి వీటిలో ఏ సినిమాను ప్రశాంత్ వర్మ ముందు రిలీజ్ చేయనున్నారో చూడాలి.



# ఆ పాత్రను చంపేయాలనుకున్న జక్కన్న

సినిమా వచ్చి రెండేళ్ళు పూర్తవుతున్న కూడా ఇంకా ఆ సినిమా రికార్డులు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతూనే ఉన్నాయి. ఆ మూవీకి సంబంధించిన ఏదో ఒక విషయం కూడా హాట్ టాపిక్ గా మారుతూనే ఉంది. ఇక రీసెంట్ గా జపాన్ లో మరోసారి ఈ సినిమా సందడి చేసింది. ఆ సందడిలో దర్శకుడు రాజమౌళి కూడా పాల్గొన్నారు. ప్రత్యేకంగా కొన్ని షోలు ప్రదర్శించగా అక్కడ రాజమౌళికి ఆహ్వానం అందింది. ఇక జపాన్ ప్రేక్షకుల ఆదరణను చూసి మురిసిపోయిన రాజమౌళి ఆ సెలబ్రేషన్స్ లో మహేష్ సినిమాకు సంబంధించిన ఒక చిన్న అప్డేట్ కూడా చెప్పాడు. అయితే సినిమాలోని కొన్ని ప్రత్యేకమైన విషయాలను కూడా అక్కడ వివరించడం హైలెట్ అయ్యింది. ఇప్పటివరకు ఏ తెలుగు ఇంటర్వ్యూలో కూడా ఆయన ఆ విషయాలను పంచుకోలేదు. నిజానికి సినిమాలో ఒక క్యారెక్టర్ ను చనిపోయే విధంగా మొదట రాసుకున్నారట. ఆ విషయాన్ని ఆయన జపాన్ ఆడియన్స్ కు ఇలా వివరించారు. ఈ సినిమాలో కొమురం భీమ్ పాత్రలో నటించిన ఎన్టీఆర్ కు జోడిగా ఒలివియా మెరీస్, జెన్నీ పాత్రలో కనిపించింది. ఈ ఇద్దరి కాంబినేషన్లో వచ్చిన కొన్ని సన్నివేశాలు చాలా లవ్లీగా అనిపించాయి. ముఖ్యంగా కొన్ని లవ్ సీన్స్ కూడా చిత్రీకరించినప్పటికీ వాటిని ఎడిటింగ్ లో తీసేసారట. అసలైతే జెన్నీ పాత్ర కథలో మొదట చనిపోయే విధంగా రాసుకున్నారట. అది ఎలా అంటే.. కొమరం భీమ్ జైల్లో ఉన్నప్పుడు ఆమె అంకుల్ స్కాట్ దగ్గర ఉన్న ఆర్మీ ప్లాన్ ను కొమరం భీమ్ కు అందించాలని ఆమె అనుకుం టుంది. నిమిషంలో స్కాట్ భార్య, జెన్ని వారికి సహాయం చేస్తుంది అని పసిగడుతుంది. అప్పటికే భీమ్ క్యారెక్టర్, రామ్ సహాయంతో అక్కడి నుంచి పారిపోతాడు. అనంతరం రామ్‌ను పట్టుకుని జైల్లో పెడతారు. ఈ క్రమంలో మళ్ళీ రాన్ కోసం జైలుకు రాగా అప్పుడు వారిద్దరిని లొంగిపోవాలని చెప్పిన స్కాట్ లేదంటే మీకు సహాయం చేసిన జెన్నీని చంపేస్తాను అని బెదిరిస్తాడు. దీంతో లొంగిపోవాలి అనుకున్న ఆ ఇద్దరికీ చివరి నిమిషంలో స్కాట్ షాక్ ఇస్తాడు. వారికి సహాయం చేసిందని కోపంతో ఉన్న స్కాట్ జెన్నీని చంపేస్తాడు. ఆ విధంగా మొదట కథ రాసుకున్నట్లుగా చెప్పిన రాజమౌళి తర్వాత అంతా విషాధమైన ఎండింగ్ ఇవ్వకూడదు అనే కారణంతో కథలో మార్పులు చేసినట్లు చెప్పాడు. అంతే కాకుండా అలా చేసినందుకు చివరి వరకు కూడా మీరు చాలా హ్యాపీగా సినిమా చూశారు అని సరదాగా చెప్పడంతో అక్కడి వారు నవ్వేశారు.

# జపాన్‌లో జక్కన్న అప్‌డేట్

స్టార్ డైరెక్టర్ రాజమౌళి ఆర్ఆర్ఆర్ సినిమాతో వరల్డ్ వైడ్ గా అందరి దృష్టిని ఆకర్షించడమే కాకుండా జపాన్ లాంటి దేశాలలో కూడా ఫ్యాన్ ఫాలోయింగ్ పెంచుకున్నారు. ఒకప్పుడు రజినీకాంత్ ని జపాన్ ఆడియన్స్ ఎక్కువగా అభిమానించేవారు. ఇప్పుడు జక్కన్న సినిమాలపై ప్రత్యేక ఆసక్తి చూపిస్తున్నారు. రాజమౌళి నుంచి రాబోయే సినిమాలకి సంబందించిన అప్డేట్స్ తెలుసుకోవాలని ఆసక్తి చూపిస్తున్నారు. తాజాగా జపాన్ లో సినిమా స్పెషల్ షోలు ప్రదర్శించారు. అక్కడ థియేటర్స్ కు జక్కన్న కూడా వెళ్లారు. ఇక ఆయన వస్తున్నారని తెలుసుకున్న జనాలు ఒక్కసారిగా ఎగబడ్డారు. రాజమౌళితో ప్రత్యేకంగా ఫొటోలు దిగడమే కాకుండా ప్రత్యేకంగా వారికి కొన్ని గిఫ్టులు కూడా ఇచ్చారు. ఇక రాజమౌళి తో పాటు ఆయన సతీమణి రామా రాజమౌళి కూడా అక్కడికి వెళ్లారు. ఇక రాజమౌళి సూపర్ స్టార్ మహేష్ బాబుతో చేయబోయే 29 సినిమాకి సంబందించిన కీలక అప్డేట్ కూడా



అక్కడే ఇచ్చారు. నెక్స్ట చేయబోయే సినిమా సినిమా స్క్రిప్ట్ వర్క్ కంప్లీట్ అయ్యిందని ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ పనులు స్టార్ట్ అయ్యాయని తెలిపాడు. అలాగే ఈ సినిమాకి సంబందించి ఇప్పటి వరకు హీరో మాత్రమే ఫైనల్ అయ్యాడని తెలిపారు. అలాగే ఈ సినిమాలో మహేష్ బాబుని హీరోగా చేస్తున్నాడని, అతను చాలా అందంగా ఉంటాడని, మూవీ కంప్లీట్ అయిన తర్వాత అతన్ని ఇక్కడికి తీసుకొచ్చి మీ అందరికి పరిచయం చేస్తానని రాజమౌళి జపాన్ అభిమానులకి చెప్పడం విశేషం. ఇక సినిమా షూటింగ్ ను వీలైనంత త్వరగా ఫినిష్ చేసి రిలీజ్ చేస్తామని కూడా అన్నారు. ఇక రాజమౌళి ఇచ్చిన అప్డేట్ జపాన్ ఆడియెన్స్ ను కూడా ఎంతగానో ఎట్రాక్ట్ చేసింది. 29 సినిమాలో ఇండోనేషియా బ్యూటీని హీరోయిన్ గా ఖరారు చేశారని జరిగినట్లు ఇదివరకే చాలా రకాల వార్తలు వచ్చాయి. అయితే ఆ విషయంలో రాజమౌళి నుంచి సరైన క్లారిటీ అయితే రాలేదు. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయంటే

క్యాస్టింగ్ సెలక్షన్ కూడా మొదలుపెట్టి ఉంటారనే మాట వినిపిస్తోంది. అలాగే త్వరలో సినిమాకి సంబందించిన అఫీషియల్ ఎనౌన్సమెంట్ తో పాటు షూటింగ్ గురించి క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. గతంలో హాలీవుడ్ క్యాస్టింగ్ ఏజెన్సీతో జక్కన్న ఒప్పందం చేసుకోవడంతో సూపర్ స్టార్ సినిమాలో హాలీవుడ్ యాక్టర్స్ నటిస్తారని టాక్ వచ్చింది. ఈ మూవీ అమెజాన్ ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్ లో ఉండబోతోందని, వరల్డ్ అడ్వాంచర్ ట్రావెలర్ గా మహేష్ బాబు ఈ చిత్రంలో కనిపిస్తాడని ఇప్పటికే రైటర్ విజయేంద్రప్రసాద్ స్పష్టం చేశారు. మహేష్ బాబు కూడా ప్రస్తుతం ఈ మూవీలో క్యారెక్టర్ కోసం ప్రత్యేకంగా రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. మహేష్ అభిమానులు అయితే ఈ సినిమా కోసం వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. జక్కన్న దీనిపై ఎప్పుడు అప్డేట్ ఇస్తాడనేది చూడాలి.

సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 22 మార్చి 2024



# ఆ పాన్ ఇండియా స్టార్‌తో 43 ఏళ్ల హాట్ బ్యూటీ

కేజీఎఫ్' ఫ్రాంచైజీ తర్వాత పాన్ ఇండియా స్టార్ యశ్ కొత్త ప్రాజెక్ట్ అనౌన్స్ మెంట్ కోసం ఎంత సమయం తీసుకున్నాడో? తెలిసిందే. కొన్ని నెలలు పాటు అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన యశ్ చివరికి లేడీ మేకర్ గీతూ మోహన్ దాస్ తో 'టాక్సిక్' అనే ప్రాజెక్ట్ ని ప్రకటించాడు. దీంతో ప్రాజెక్ట్ ప్రకటన వచ్చేసింది? ఇక నుంచి అంతా హడావుడిగానే ఉంటుందని అభిమానులు భావించారు. కానీ మళ్లీ సన్నివేశం ఒక్కసారిగా మౌనం అయింది. అనౌన్స్ మెంట్ తర్వాత కూడా రాఖీభాయ్ సైలెంట్ గానే ఉన్నాడు. ఎంత ఘాటు గ్లామరో.. ఆ తర్వాత మళ్లీ ఎలాంటి అప్ డేట్ లేదు. స్టోరీ లాక్ అయింది. హీరో లాక్ అయ్యాడు? ఇంకెందుకు ఆలస్యమని రకరకాల సందేహాలు...ప్రచారాలు తెరపైకి వచ్చినప్పటికీ వాటిని పట్టించుకుంది లేదు. ఇలా కొంత కాలం గడిచింది. ఈ నేపథ్యంలోనే ఇటీవలే ఓ పాన్ ఇండియా సినిమాతో సౌత్ మార్కెట్ లో లాంచ్ అవుతున్నాను అంటూ కరీనా కపూర్ ప్రకటించింది. దీంతో ఆసినిమా ఏంటి? అని ప్రచారం షురూ అయింది. 'టాక్సిక్' సినిమాకే ఆమెని ఎంపిక చేసారని కొన్ని గెస్సింగ్స్ అయితే తెరపైకి వచ్చాయి గానీ క్లారిటీ లేని అంశం కావడంతో నమ్మని వర్గం అంతే బలంగా ఉంది. అయితే బాలీవుడ్ సినిమా 'ది క్రూ' ప్రమోషన్ లో బిజీగా ఉన్న కరీనా ఓ ఇంటర్వ్యూలో సౌత్ సినిమా షూట్ కి రెడీ అవుతున్నానని మరోసారి రివీల్ చేసింది. దీంతో అది 'టాక్సిక్' సినిమా అనే విషయాన్ని పరోక్షంగా ఇలా రివీల్ చేస్తుందంటూ ప్రచారం వెడెక్కుతోంది. ఇదే నిజమైతే 38 ఏళ్ల యశ్ తో 43 కరీనా మధ్య రొమాన్స్ సంగతేంటి? అన్నది సీరియస్ గా ఆలోచించా ల్సిన విషయమే. ఇద్దరి మధ్య వయసు వ్యత్యాసం భారీగా ఉంది. 15 సంవత్సరాలు గ్యాప్ కనిపిస్తుంది. సాధారణంగా హీరో వయసు ఎక్కువగా...హీరోయిన్ వయసు తక్కువ గానూ ఉంటుంది. కానీ ఇక్కడ సీన్ అందుకు పూర్తి భిన్నంగా ఉంది.

# భర్త కోసం ప్రేమతో స్వీట్

పుల్కిత్ సామ్రాట్-కృతి కర్బందా వివాహ బంధంతో ఒకటైన సంగతి తెలిసిందే. కోడలి హోదాలో కృతి కర్భందా అత్తగారింట్లో అడుగు పెట్టింది. ప్రస్తుతం కొత్త పెళ్లి కూతురు అత్తింటి ప్రేమానురాగాల్లో మునిగి తేలుతేంది. వెళ్లి వెళ్లగానే ఫ్యామిలీ మొత్తాన్ని తనవైపుకు తిప్పుకే కార్యక్రమాలు మొదలు పెట్టేసింది. పుల్కిత్ అమ్మమ్మతో ప్రేమతో మొలుగుతోన్న ఓ ఫోటోని ఇన్ స్టాలో షేర్ చేసింది. అందులో అమ్మమ్మతో ఆప్యాయంగా దిగిన ఫోటోని చూస్తుంటే కృతి ఆకుటుంబంలో కలిసి పోవడానికి ఎంతో సమయం పట్టదని పిస్తుంది. ఇక అత్తింటి వారి కోసం అప్పుడే వంటల కార్యక్రమం కూడా మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. ఇష్టమైన వంటకాలు అన్నింటిని వండి వడ్డించడం మొదలు పెట్టింది. ముఖ్యంగా కృతి కర్బాందా ఓ స్పెషల్ స్వీట్ చేయడం చేయితిరిగిన వంటగత్తె. భర్త కోసం ఆ స్వీట్ ని ఎంతో స్పెషల్ గా చేసినట్లు తెలుస్తోంది. దాని పేరు ఫలే రసోయి హల్వా. అమ్మడు ఒక్క స్వీట్






తయారీతో నూటికి నూరు మార్కులు కొట్టేసింది. ఆ స్వీట్ ని కుటుంబ సభ్యులంతా టేస్ట్ చేసి సూపరనేసారు. ఇక కొత్త పెళ్లి కూతురు అంతే అందంగానూ ముస్తాబైంది. మెరూన్ కలర్ ఎథ్నిక్ వేర్ లో తళతళ లాడిపోతుంది. సింపుల్ మ్యాకప్ లో కనిపిస్తుంది. మెడలో మంగళ సూత్రం అలాగే ఉంది. ఇప్పటి సెలబ్రిటీ పెళ్లి కూతుళ్లు పెళ్లైన వెంటనే మంగళ సూత్రం మెడ నుంచి తొలగిస్తున్న వైనం చూస్తూ నే ఉన్నాం. కానీ కృతి కర్భందా మాత్రం ఇంకా ఆ ఛాన్స్ తీసుకోలేదు. అలాగే పుల్కిత్- కృతి పెళ్లి దుస్తుల్లో ఉన్న మరో ఫోటో కూడా నెట్టింట వైరల్ అవుతోంది. ఇక కృతి కర్బందా కి పెద్దగా సినిమా రెండేళ్లగా అవకాశాలు కూడా రావడం లేదు. ప్రస్తుతం 'రిస్కీ రోమియో 'అనే సినిమాలో నటిస్తోంది. చేతిలో ఉన్నది ఈ ఒక్క సినిమానే.

# గ్రౌండ్ లో స్టార్ హీరోల రచ్చ






స్టార్ హీరోలు గ్రౌండ్ లో రచ్చకి రెడీ అవుతున్నారా? ఒకర్ని మించి ఒకరు పోటీకి ముస్తాబుతున్నారా? అంటే అవుననే తెలుస్తోంది. వివరాల్లోకి వెళ్తే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ 16వ చిత్రం బుచ్చిబాబు సాన దర్శక త్వంలో ఓ రా అండ్ రస్టిక్ చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఈనెల 20న సినిమా ప్రారంభం కానుంది. ఓ ఆటను కేంద్రంగా చేసుకుని బలమైన భావోద్వేగతంతో ఈ చిత్రాన్ని తెరకెక్కించ బోతున్నారుట. ఇందులో చరణ్ క్రీడాకారుడి పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. ఆ ఆట కబడ్డీ లేదా ఫుట్ బాల్ నేపథ్యమని లీకులందుతున్నాయి. ఇదే నిజమైతే చరణ్ తొలిసారి క్రీడాకా రుడి రోల్ ఇదే అవుతుంది. ఇంతవరకూ ఈ తరహా పాత్రలు ఆయన పోషించలేదు. ఇక మెగా పవర్ స్టార్ స్నేహితుడు శర్వానంద్ కూడా సరిగ్గా ఇదే సమయంలో ఓస్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ సినిమా చేస్తున్నాడు. అభిలాష దర్శకత్వంలో బైక్ రేసింగ్ నేపథ్యంలో ఓ పీరియాడికల్ స్పోర్ట్స్ డ్రామాగా దీన్ని తెరకెక్కి స్తున్నారుట. ఇందులో బైక్ రేసర్ పాత్రలో శర్వానంద్ కనిపించనున్నాడు. అలాగే యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కథానాయకుడిగా సాగర్. కె. చంద్ర దర్శకత్వంలో 'టైసన్ నాయుడు' అనే చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. పోలీస్ యాక్షన్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కుతోన్న సినిమాలో స్పోర్ట్స్ నేపథ్యం కూడా ఉన్నట్లు తెలిసింది. ఇక కోలీవుడ్ హీరోలు ఆర్య...ధృవ్ కూడా క్రీడా నేపథ్యాన్ని బేస్ చేసుకుని సినిమాలు చేస్తున్నారు. 'సార్పట్ట'లో బాక్సర్ గా అలరించిన ఆర్య ఇప్పుడా సినిమా సీక్వెల్ కి రెడీ అవుతున్నాడు. రన్ టైమ్ ఎంతంటే.. మరోసారి బాక్సర్ గా మారేందుకు రెడీ అవుతున్నాడు. పా .రంజిత్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నా డు. అలాగే ధృవ్ విక్రమ్ తో కలిసి ఓ సినిమా చేస్తున్నాడు. కబడ్డీ క్రీడాకారుడు మానతి పి. గణేషన్ జీవిత కథ ఆధారంగా ఈ చిత్రాన్ని మారి సెల్వరాజ్ తెరకెక్కిస్తున్నాడు. ఇక మాధవన్..సిద్ధార్థ్ ప్రధాన పాత్రల్లో ఎస్. శశికాంత్ టెస్ట్ అనే చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. చెన్నై లో జరిగిన ఓ టెస్ట్ మ్యాచ్ అధారంగా దీన్ని రూపొందిస్తున్నారు.














అర్జునుడి గీతోపదేశం

ఫొటోలుః హర్షవర్ధన్

www.suryaa.com cinema@suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
ENTERTAINMENT UNLIMITED



తమన్నా